## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 83 ఆదివారం, అక్టోబర్ 20, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## గ్రూప్-1 విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించకండి



### పోలీసులకు సీఎం రేవంత్ సూచన

**విద్యార్థులు కూడా ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి**

**పరీక్షలు తరుచూ వాయిదా వేస్తే విద్యార్థులు నష్టపోతారన్న సీఎం**

**కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్న ముఖ్యమంత్రి**

"విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాను... ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని కోరుతున్నాను... మోసగాళ్ళ మాటలు విని మోసపోవద్దు. అలాగే పోలీసులు కూడా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించవద్దని కోరుతున్నాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అకాడమీలో పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... తరుచూ పరీక్షలు వాయిదా వేయడం వల్ల విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. అభ్యర్థులు గతంలో పరీక్షల కోసం ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ, లైబ్రరీల చుట్టూ తిరిగే వారన్నారు. కానీ వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు తాము సమయానికి నోటిఫికేషన్ ఇచ్చి, ఉద్యోగాలు ఇస్తున్నామని,

(మిగతా 2వ పేజీలో)

## 420లకు నా విజన్ అర్థంకాదు: సీఎం చంద్రబాబు



**రాజధాని అమరావతి నిర్మాణం పునఃప్రారంభం**

**సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేసిన చంద్రబాబు**

**అమరావతికి లక్ష కోట్లు ఖర్చవుతుందని తప్పుడు ప్రచారం చేశారంటూ ఆగ్రహం**

గత ఐదేళ్లుగా మూలనపడిన రాజధాని అమరావతి పనులు నేడు మళ్లీ పట్టాలెక్కాయి. సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేయడం ద్వారా సీఎం చంద్రబాబు అమరావతి పునర్ నిర్మాణానికి నేడు తెరలేపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశామని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని

(మిగతా 2వ పేజీలో)



## విశాఖలో మంత్రి నారా లోకేశ్ ఆకస్మిక తనిఖీలు

**లైబ్రరీ తెరవకపోవడంపై అసహనం**

**విశాఖపట్నంలో మంత్రి నారా లోకేశ్ పర్యటన**

**ప్రాంతీయ గ్రంథాలయం, ఎలిమెంటరీ స్కూల్లో తనిఖీలు**

**గ్రంథాలయం మూసివేసి ఉండడాన్ని గుర్తించిన లోకేశ్**



## ఆరు రోజుల్లో 70 విమానాలకు బాంబు బెదిరింపులు..

**ఎయిర్‌లైన్స్ సీఈఓలతో భేటీ**



## తూచా తప్పకుండా అమలవాల్సిందే

**బాల్య వివాహ నిషేధ చట్టంపై సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

**వ్యక్తిగత చట్టాలు అడ్డుకావని వ్యాఖ్య**

## 'తెలంగాణలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర'



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన ముద్రగడ కుమార్తె క్రాంతి

**నేడు జనసేన పార్టీలో భారీగా చేరికలు**

**ముద్రగడ క్రాంతికి, ఆమె భర్తకు జనసేన కండువా కప్పిన పవన్**

**జనసేనలోని చేరిన పలువురు గుంటూరు కార్పొరేటర్లు**




వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి నేడు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. క్రాంతి భర్త కూడా పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరే కాకుండా... గుంటూరు కార్పొరేషన్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు, కొందరు జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్లు కూడా జనసేనలో చేరారు. పెడన నియోజకవర్గం నుంచి ఓ ఎంపీటీసీ, పలువురు మాజీ ఎంపీటీసీలు, సర్పంచిలు కూడా పార్టీలోకి వచ్చారు. వీరందరికీ పవన్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

## రైతు భరోసాపై తుమ్మల నాగేశ్వరరావు చేతులెత్తేస్తున్నట్లుగా ప్రకటన చేశారు: కేటీఆర్



2లో

# 420లకు నా విజన్ అర్థంకాదు: సీఎం చంద్రబాబు

వెల్లడించారు. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు... కానీ విమర్శించిన వాళ్లే 420 లు అయ్యారని ఎద్దేవా చేశారు.

"నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు... తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్...యాక్ట్ లోకల్ అనే నినాదం ఉండేది. ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**లక్ష కోట్లు ఖర్చు అంటూ తప్పుడు ప్రచారం**

రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని... తమ వద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు...భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం. అమరావతిని పట్టుకుని శ్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. వర్షాలకు చెన్నై, హైదరాబాద్ లో నీళ్లొచ్చాయి. బెంగళూరులో జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్లు వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు.

**పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి**

అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్ల లో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా.



**సుందర నగరంగా అమరావతి నిర్మాణం**

1,631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది... నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు... అరాచకం శాశ్వతం కాదు... మనం చేసే మంచి పనులే శాశ్వతం. అమరావతిలో గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు.

# 6 రోజుల్లో 70 విమానాలకు బాంబు బెదిరింపులు

## ఎయిర్‌లైన్స్ సీఈఓలతో భేటీ

భారత్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపుల పర్వం తీవ్ర కలకలం రేపుతోంది. అటు దేశీయంగా నడిచే వాటితోపాటు విదేశాలకు వెళ్తున్న అనేక ఎయిర్‌లైన్స్ వరసగా బాంబు బెదిరింపులు వస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. గడిచిన ఆరు రోజుల్లో ఏకంగా 70 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయంటే.. వీటి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓవైపు అధికారులు, కపౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ నకిలీ బెదిరింపులపై దర్యాప్తు జరుపుతున్నప్పటికీ పరిస్థితులో మార్పు కనిపించడం లేదు. ఈ క్రమంలో తాజాగా 'బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ' (బీసీఏఎస్) అప్రమత్తమైంది. విమానయాన సంస్థల సీఈఓలతో శనివారం సమావేశమైంది. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ భవన్‌లోని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో.. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించే బెదిరింపులను ఎదుర్కోవడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్ఓపీ) అనుసరించాలని సీఈవోలను కోరినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్న వేళ.. ప్రయాణికులకు అసౌకర్యం, క్యారియర్‌లకు నష్టం కలగకుండా ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించింది. బెదిరింపులు, వాటి పట్ల తీసుకుంటున్న చర్యల గురించి తెలియజేయాలని కోరింది. ఇక గత వారం రోజులుగా 70కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. శనివారం ఒక్కరోజే వివిధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలకు 30కి పైగా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇప్పటివరకు జరిపిన విచారణలో బెదిరింపులు వచ్చిన బెదిరింపులు వాటిలో ఐపీ (ఇంటర్నెట్ ప్రోటోకాల్) చిరునామాలు లండన్, జర్మనీ, కెనడా, యూఎస్ నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు.



# రైతు భరోసాపై తుమ్మల చేతులెత్తేస్తున్నట్లుగా ప్రకటన చేశారు: కేటీఆర్



రైతు భరోసాను రేపో... మాపో ఇస్తామని ప్రభుత్వం ఇప్పటి వరకు చెబుతూ వచ్చిందని, కానీ ఈరోజు తుమ్మల నాగేశ్వరరావు మాత్రం చేతులెత్తేస్తున్నట్లు ప్రకటించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. చేతకానితనంతో రైతులను మోసం చేస్తామంటే ఊరుకునేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. వానాకాలం సీజన్‌లో రైతుబంధును ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టారని, తద్వారా లక్షలాదిమంది రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు. రైతుబంధు విషయంలో వాయిదా మీద వాయిదా వేస్తూ వచ్చిన ప్రభుత్వంపై అప్పుడే తమకు అనుమానం కలిగిందని తెలిపారు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వదిలి పెట్టరన్నారు. ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్... గద్దెనెక్కాక రైతులను ఏడిపిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నదాతల ఉసురు తగులుతుందని కేటీఆర్ శాపనార్థాలు పెట్టారు. రైతుబంధు పేరుతో కేసీఆర్ రూ.10 వేలు ముష్టి వేస్తున్నాడని, తాము రూ.15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడకు పోయాడని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టి... వారి జీవితాలను నాశనం చేసి... లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేయడానికి డబ్బులు ఉంటాయి కానీ... రైతులకు రూ.7,500 కోట్లు ఇవ్వడానికి లేవా? అని ప్రశ్నించారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చి రైతులను గోస పెడుతున్నారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తారన్నారు.



## ప్రజా క్షేత్రంలో ఏం హామీలు ఇచ్చారో గుర్తు చేసుకోండి: రేవంత్‌కు ఈటల సవాల్

నిజామాబాద్: గ్రూప్–1 విషయంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ దుర్మార్గ జీవో ఇచ్చిందని, 29ని సడలించాలని నిరుద్యోగులు ఆందోళన నిర్వహిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగుల ఆందోళనకు బీజేపీ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు దీరి ఏడాది కావస్తోందని.. ఇప్పటి వరకు ఇచ్చినా ఏ హామీ సరిగా అమలు కావడం లేదని మండిపడ్డారు. 'ఏ రైతు అయినా రుణ మాఫీ కాకపోతే రెండు లక్షల రుణం తీసుకోండి రేవంత్ అన్నారు. నేను సీఎం కాగానే మాఫీ చేస్తామని అన్నారు. సూటిగా ఒకటే మాట అడుగుతున్నా. ప్రజా క్షేత్రంలో ఏం హామీలు ఇచ్చారో గుర్తు చేసుకోండి. పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని ప్రజలు భావిస్తున్నారు. పెంచిన పింఛన్లు దేవుడెరుగు.. ఉన్న పింఛన్లు ఎత్తేస్తున్నారు. దేవుళ్ళ మీద ఒట్లు వేశారు. గట్టు మీద పెట్టేశారు. రిటైర్డ్ అయ్యిన ఉద్యోగులకు సెటిల్ మెంట్‌లు చేసే పరిస్థితి లేదు. ఆర్థిక పరిస్థితి బాగాలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉద్యమ కార్యాచరణ ప్రకటించబోతున్నారు.' అని ఈటల పేర్కొన్నారు.

# విశాఖలో మంత్రి నారా లోకేశ్ ఆకస్మిక తనిఖీలు

లైబ్రరీ తెరవకపోవడంపై అసహనం

విశాఖపట్నంలో మంత్రి నారా లోకేశ్ పర్యటన

నెహ్రూ బజార్ లో ప్రాంతీయ గ్రంథాలయం, ఎలిమెంటరీ స్కూల్లో తనిఖీలు

గ్రంథాలయం మూసివేసి ఉండడాన్ని గుర్తించిన లోకేశ్





మంత్రి నారా లోకేశ్ విశాఖలో పర్యటిస్తున్నారు. ఇవాళ నగరంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నెహ్రూ బజార్ లో ఉన్న ప్రాంతీయ గ్రంథాలయాన్ని, మున్సిపల్ ఎలి మెంటరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేశ్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణ యించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలును తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేశ్... కొద్దిసేపు వారితో సరదాగా గడి పారు. ఏ, బీ, సీ, డీ లు... రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమా ధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేశ్ ఫోటో దిగారు.

## గ్రూప్-1 విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించకండి

కాబట్టి కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని నిరుద్యోగులకు సూచించారు. నోటిఫికేషన్ ఇచ్చాక నిబంధనలు మార్చితే కోర్టులు కొట్టి వేస్తాయన్నారు. జీవో 55 ప్రకారం వెళితే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం జరిగేదన్నారు. ఉద్యోగాల భర్తీపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో నిరుద్యోగులను వీళ్లు ఎప్పుడైనా కలిశారా? అశోక్ నగర్ వచ్చి మాట్లాడారా? ప్రగతి భవన్‌కు పిలిపించుకున్నారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పరీక్షల నిర్వహణ విధానాన్ని హైకోర్టు సమర్థించిందన్నారు.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన ముద్రగడ కుమార్తె క్రాంతి

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, జనసేన పార్టీలోకి చేరికలు తమపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చే ఒదుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పల్లె పండుగ కార్యక్రమం గ్రామాల్లో అభివృద్ధికి ఊతమిస్తోందని, మునుపెన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ సమర్థంగా పనిచేస్తోందని అన్నారు. ఇటీవల ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ పై ముద్రగడ పద్మనాభం తీవ్ర వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఆ సమయంలో ముద్రగడ కుమార్తె క్రాంతి బాహాటంగా పవన్ కల్యాణ్ కు మద్దతు ప్రకటించారు. అటు, పిఠాపురంలో పవన్ గెలిస్తే తన పేరు మార్చుకుంటానన్న ముద్రగడ... ఎన్నికల్లో పవన్ గెలవడంతో నిజంగానే తన పేరు మార్చుకున్నారు. తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకున్నట్టు గెజిట్ కూడా విడుదల చేశారు.

## 'తెలంగాణలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర'

### కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతుందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. అందుకు జీవో నంబర్ 29 ఓ సంకేతమన్నారు బండి సంజయ్. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ మాట్లాడుతూ..' తెలంగాణలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతోంది. సోనియా జన్మదినం... నిరుద్యోగుల బలిదినం కాబోతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా దిగి రావాలి. గ్రూప్ 1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయాల్సిందే. నన్ను అరెస్ట్ చేసే దమ్ముందా?, నిరుద్యోగ ర్యాలీలో విధ్వంసం చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర, కేటీఆర్ ఓ యూజ్ లెస్ ఫెలో. నేను పేపర్ లీకేజీ చేసినట్లు ఫ్యామిలీతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా?. డ్రగ్స్ తీసుకుని చీకటి దందాలు సాగించిన బతుకు నీది. నా జోలికొస్తే... నీ చీకటి బతుకులను బయటపెడతా. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు బిడ్డా. కాంగ్రెస్‌తో కుమ్మక్కు రాజకీయాలు చేస్తోంది మీరు కాదా?, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, కాళేశ్వరం కేసులు రాకుండా చీకటి రాజకీయాలు చేస్తోంది మీరే. కాంగ్రెస్ తో పగలు ఫైటింగ్... రాత్రిళ్లు లవ్వింగ్ బతుకు మీది. తెలంగాణలో బీఆర్ఎస్ పనైపోయింది. జేసీబీ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేచే పరిస్థితి లేదు. 2028లో తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. సికింద్రాబాద్ లో భజరంగ్ దళ్ కార్యకర్తలు, ప్రజలపై పోలీసుల లాఠీఛార్జ్ ను ఖండిస్తున్నా. ప్రశాంతంగా జరుగుతున్న ప్రదర్శనను అడ్డుకుని హింసను సృష్టించడం దారుణం.. పోలీసుల తీరు దుర్మార్గం' అని ధ్వజమెత్తారు.

## బండి సంజయ్ నిరసన తెలిపితే అడ్డుకోలేదు... మావాళ్లను అరెస్ట్ చేశారు: హరీశ్ రావు

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ వచ్చి గంటలపాటు నిరసన తెలియజేస్తుంటే అడ్డుకోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపితే మాత్రం అరెస్ట్ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గ్రూప్–1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజు శ్రవణ్, ఇతర నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌ను హరీశ్ రావు ఖండించారు. బండి సంజయ్ గంటలపాటు నిరసన తెలిపినా అడ్డుకోలేదని, కానీ తమ పార్టీ నేతలను వెంటనే అరెస్ట్ చేయడంతోనే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉన్న చీకటి ఒప్పందం బట్టబయలైందన్నారు. బీఆర్ఎస్ నేతల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నట్టు తెలిపారు. రాజకీయాలు పక్కనబెట్టి ముందు విద్యార్థుల సమస్య పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆపాలని హరీశ్ రావు హితవు పలికారు.

## తూచా తప్పకుండా అమలవాల్సిందే

### బాల్య వివాహ నిషేధ చట్టంపై సుప్రీంకోర్టు స్పష్టీకరణ

### వ్యక్తిగత చట్టాలు అడ్డుకావని వ్యాఖ్య



న్యూఢిల్లీ: బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేయాల్సిందేనని సుప్రీంకోర్టు పేర్కొంది. దాని అమలులో వ్యక్తిగత వివాహ చట్టాలతో పాటు మరే ఇతర చట్టాలూ అడ్డంకి కాజాలవని స్పష్టం చేసింది. వాటిలో ఏది ముందనే ప్రశ్న తలెత్తే సందర్భంలో బాల్య వివాహాల నిషేధ చట్టమే అమలవుతుందని పేర్కొంది. సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జె.బి.పార్డీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు 141 పేజీల తీర్పు వెలువరించింది. బాల్య వివాహాల కట్టడికి మరింత సమర్థమైన విధానాలను అమలు చేయాలంటూ దాఖలైన పిల్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. "బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత. బాలలకు, ముఖ్యంగా బాలికలకు ఆరోగ్యం, విద్య, ఉపాధితో పాటు జీవించే అవకాశాలనే ప్రశ్నార్థకం చేస్తుంది. కానీ భారత్‌లో బాల్య వివాహాలు ఇంకా ప్రబలంగా ఉండటం దురదృష్టకరం" అంటూ ఆవేదన వెలిబుచ్చింది. వాటి కట్టడికి జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా బాల్య వివాహాల నిషేధ అధికారులను నియమించాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. చట్టం అమలు తీరుతెన్నులపై మహిళా, శిశు సంక్షేమ, హెూం శాఖలు మూడు నెలలకు ఓసారి సమీక్ష జరపాలని సూచించింది. బాల్య వివాహాలు తప్పని, వాటికి కఠిన శిక్షలు తప్పవని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. "వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లు, ఎస్పీలపై ఉంటుంది. ఇందుకోసం పోలీసు శాఖలో జువనైల్ విభాగాన్ని ఏర్పాటు చేయాలి" అని పేర్కొంది.





## నెహ్రూనగర్ తండా లో జరిగిన సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం

జనసముద్రంన్యూస్ అక్టోబర్19, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం లోని ముటుకూరు పంచాయతీ లో గల నెహ్రూనగర్ తండా లో పల్లెపండుగ వారోత్సవాల సందర్భంగా సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం 19.10.2024 అనగా శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముటుకూరు సర్పంచ్ దొండపాటి చెన్నయ్య , దుర్గి మండల టిడిపి నాయకులు దుగ్గెంపూడి జానకి రామయ్య, గ్రామ సర్పంచ్ వడితే రాంజీ నాయక్పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నెహ్రూనగర్ తండా వాసులు పాల్గొన్నారు.

## మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి 20/10/2024 (ఆదివారం) పర్యటన వివరాలు



జనసముద్రంన్యూస్ అక్టోబర్19, పల్నాడు జిల్లా, మాచర్ల. ఉదయం గం॥08:30 ని మాచర్ల చెన్నకేశవస్వామి ఆలయంలో కొప్పుల మహేష్ వివాహ కార్యక్రమానికి హాజరవుతారు. ఉదయం గం॥09:30 ని॥ వేపకంపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సి.సి రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమం.ఉదయం గం॥10:15 ని॥ పెద్దకోదంగుండ్ల గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సి.సి రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమం. ఉదయం గం॥11:00 ని॥ గాదేవారిపల్లె గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సి.సి రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమం. ఉదయం గం॥11:45 ని॥ కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తారు మధ్యాహ్నం గం॥1:00 ని॥ అనుపు జలాశయంలో చేప పిల్లల్ని విడుదల చేస్తారు. మధ్యాహ్నం గం॥2:00 ని॥ కొత్తపల్లి గ్రామంలో వెంకటరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తారు. మధ్యాహ్నం గం॥2:30 ని॥ శిరిగిరిపాడు గ్రామంలో జింకల వారి వివాహ కార్యక్రమానికి హాజరవుతారని మాచర్ల శాసనసభ్యుల కార్యాలయం తెలిపింది.

## పాము కాటుతో మహిళ మృతి

రామాపురం రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19

పాము కాటుతో షేక్ తహరిన్ అనే మహిళ మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని హస్నాపురం పంచాయతీ హస్నాపురం కస్పా కు చెందిన షేక్ తహరిన్ సెప్టెంబర్ 27వ తేదీన పాము కాటుకు గురవడంతో తన కుటుంబీకులు మెరుగైన చికిత్స కోసం బెంగళూరు విక్టోరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 18వ తేదీన మృతి చెందినట్లు బంధువులు తెలపారని ఆయన అన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసామన్నారు.



## లా విద్యార్థుల కు సప్లమెంటరీ నిర్వహించాలి

జన సముద్రం న్యూస్,19 అక్టోబర్,అనంతపురం.లా విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అనిత ,రిజిస్టర్ రమేష్ బాబు గార్లను కలిసిన ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ ఎయిడెడ్ అసోసియేషన్ మరియు న్యాయ విద్యార్థులు వారి విన్నపాన్ని తెలిపారు. ఉపకులపతి అనిత ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ ఎయిడెడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డే రామకృష్ణ మాట్లాడుతూ ఆరో సెమిస్టర్ రివల్యూషన్ రిజల్ట్స్ విడుదల చేసి ఫెయిల్ అయిన ఐదవ ఆరవ సెమిస్టర్ విద్యార్థులకు సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు ఒకవేళ కుదరకపోతే ఇన్స్టెంట్ ఎగ్జామ్ కైనా అనుమతి ఇచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో. ఎన్జీవో నేచురల్ జస్టిస్ లీగల్ ఎయిడెడ్ సభ్యులు హేమంత్ రాజు, చంద్ర,భాస్కర్, రవి, జయరాజ్,కృప, మధు మరియు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించండి సారూ.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19ద్వారకాతిరుమల, మండలంలోని సత్తాల గ్రామంలో ఎన్నో ఏళ్లుగా అంగన్వాడి కేంద్రం లేక చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా.. తమ పిల్లల భవిష్యత్తు మారడం లేదని వాపోయారు. గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఒక అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కోరారు.

# వేడుకగా పల్లె పండుగ కార్యక్రమం

### సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి భూమి పూజ

### ఎమ్మెల్యే జూలకంటి కి జేజేలు పలికిన ప్రజలు



జనసముద్రంన్యూస్ అక్టోబర్19, పల్నాడు జిల్లా, రెంటచింతల, దుర్గి.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలు మాచర్ల నియోజకవర్గంలో వేడుక లాగా కొనసాగుతు న్నాయి. శనివారం మాచర్ల నియోజకవర్గం పరిధిలోని రెంటచింతల పాల్వాయి గేటు, దుర్గి, అడిగొప్పల గ్రామాలలో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిమెంటు రోడ్లకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు పూర్తిగా చిన్న భిన్నమయ్యాయని అన్నారు. ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొని ప్రశ్నించేందుకే భయపడ్డ రోజుల నుండి సంక్షేమాన్ని అభివృద్ధి చేసుకునే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు తమ యొక్క సమస్యలను స్వేచ్ఛగా అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు విన్న ప్రజాప్రతినిధులు అధికారులు సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రానున్న రోజుల్లో



ఏ ఒక్క గ్రామ పంచాయతీలో సిమెంటు రోడ్డు లేని గ్రామాలను చూడబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అరకొరగా నిర్మించిన సిమెంటు రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు లేకుండానే చేసి బిల్లులు చేసుకున్న సంఘటనలు చూశామన్నారు. డ్రైనేజీలతో ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్ల ద్వారా మురుగునీరు సక్రమంగా ప్రవహించి దోమల బారిన పడకుండా, రోగాల దరిచేరకుండా ఉండే అవకాశం ఉందని అన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న విద్యుత్ లైన్ మెన్ ను సన్మానించిన గ్రామ ప్రజలు

అక్టోబర్ 16 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల పరిధిలోని తీదేడు(వెంకటంపేట) గ్రామ విద్యుత్ లైన్ మెన్ వడ్లకొండ యాదయ్య బదిలీపై వెళ్లిన సందర్భంగా లైన్ మెన్ ను తీదేడు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ లైన్ మెన్ యాదయ్య తీదేడు సబ్ స్టేషన్ పరిధిలో 20 సంవత్సరాలు పని చేసి ప్రజల మన్నలను పొందారు,యాదయ్య ప్రజాలందరితో కలిసిమెలిసి ఉండి పనులు చేశేవారు.యాదయ్య చిన్న,పెద్ద తేడాలేకుండా అందరిని కలుపుకొని ఉండేవారు.ఆయన బదిలీ పైన పోతుంటే గ్రామప్రజాలు చాలా బాధపడుతున్నారు.బదిలీపైన వెళ్తున్న లైన్ మెన్ వడ్లకొండ యాదయ్య ను గ్రామ ప్రజలు,విద్యుత్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, రామవత్ శ్రీనివాస్ నాయక్,గంటల చంద్రమౌళి,మెండే రాములు,విద్యుత్ సిబ్బంది: శ్రీను, నరేష్, సర్వర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

రామాపురం రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19 మండలంలోని పద్మావతి కోళ్ల పెంపక కేంద్రంలో శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి తుపాకుల గోవిందరాజు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని కుమ్మరపల్లి వద్ద పద్మావతి కోళ్ల పెంపకంలో పనిచేస్తున్న తుపాకుల గోవిందరాజు శుక్రవారం మద్యం సేవించి తన భార్యతో గొడవ పెట్టుకుని పురుగుల మందు త్రాగడంతో హుటాహుటిన అతని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు ఆయన తెలిపారు



## పల్నాడు బీసీ యువజన సంఘం ఇన్చార్జి గా దేరంగుల గురవయ్య నియామకం

జనసముద్రంన్యూస్, అక్టోబర్19,పల్నాడు జిల్లా, మాచర్ల.

పల్నాడు జిల్లా బీసీ యువజన సంఘం ఇన్చార్జి గా జెట్టిపాలెం గ్రామస్తుడైన దేరంగుల గురవయ్య నీ శనివారం జాంబవ రాజు నియమించటం జరిగింది. ఈ సందర్భంగా జాంబవ రాజు కు గురవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.





## సూరే సుబ్రమణ్యం గుప్తా జ్ఞాపకార్థం 200 మందికి (నారాయణ సేవ) అన్నదాన కార్యక్రమం

జనసముద్రంన్యూస్, అక్టోబర్19, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి

పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్లో వేంచేసి యున్న ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవీ సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతలు ఉప సర్పంచ్ సూరే అంకారావు అండ్ బ్రదర్స్ మరియు కుటుంబ సభ్యులు కలిసి కీర్తిశేషులు సూరే సుబ్రహ్మణ్యంగుప్త జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమంలో భాగంగా 200 మందికి నారాయణ సేవ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది . ఈ నారాయణ సేవా కార్యక్రమంలో సూరే ఆంజనేయులు ధర్మపత్ని వెంకట్రావమ్మ , జిల్లా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు, కొత్త సాయి మారుతి, సూరే పద్మా , కొత్త సత్యవతి, సూరే అరుణ్ కుమార్ ధర్మపత్ని గీత, ఇమ్మడిశెట్టి కోమలి, భవనారి అనంత, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి , ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, మిత్తింటి గాయత్రి, గుండా ప్రసన్న , పందిరి ప్రమీల, పోలిశెట్టి వెంకటలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

దొనకొండ మండలంలోని కొచ్చర్లకోట గ్రామం నందు కొచ్చర్లకోట గ్రామానికి చెందిన చీరాల సంతమ్మ 48 సంవత్సరాలు ఈమె ఒంటరి మహిళ గా జీవనం సాగిస్తూ ఉంది. ఉదయం కొచ్చర్ల కోట గ్రామంలో రోడ్డు దాటుతుండగా మాచర్ల నుండి దొనకొండ వైపు వెళ్తున్న సిమెంటు లోడు లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై న ఆమెను 108 వాహనంలో మార్కాపురం తరలిస్తుండగా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సిఐ . ఎస్సై విజయ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## గ్రామ అభివృద్దే లక్షంగా జి. కొట్టాల గ్రామంలో “పల్లె పండుగ”

### - హాజరైన గ్రామ ప్రభుత్వ అధికారులు,టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19 ( పామిడి రూరల్ ) పామిడి మండల పరధి లో ఉన్నటువంటి జి.కొట్టాల గ్రామ పంచాయతీ నందు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామం లో ఉన్న సీసీ రోడ్డుకు భూమిపూజ చేసారు. అనంతరం, గ్రామ టిడిపి నాయకులు మాట్లాడుతూ గ్రామం,అభివృద్ధి కోసం ప్రభుత్వం, 10.లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసారని, వాటిని సక్రమంగా వాడుకుని సీసీ రోడ్లు, మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టి, గ్రామ అభివృద్ధి కి తోడ్పాడాలని చూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సచివాలయం సిబ్బంది మరియు గ్రామ టీడీపీ,సీనియర్ కార్యకర్తలు హరి కుమార్, ఆదినారాయణ, గోపాల్, పరమేష్ తదితరులు హాజరయ్యారు.



## యశోద కృష్ణ అలంకరణలో చిన్న వెంకన్న భక్తులకు దర్శన ఇచ్చారు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 ద్వారకాతిరుమల, పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో స్వామివారి ఆశ్వయుజ తిరు కళ్యాణ మ హెూత్సవ ములు అత్యంత వైభవముగా ఆలయం అధికారులునిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా ప్రతిరోజు రకరకాల అలంకారాలలో స్వామివారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నారు .ఏడవ రోజు యశోద కృష్ణ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారికి శని వారం ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు,



## చిన్న వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 ద్వారకా తిరుమలచిన్న వెంకన్న క్షేత్రం శనివారం ఉదయం గోవింద నామస్మరణలతో మార్మోగింది. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం అదేవిధంగా స్వామివారి కల్యాణోత్సవాలు కావడంతో రద్దీ ఏర్పడింది. ఆలయ విభాగాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. కేశఖండనశాల క్యూ లైన్లు. అనివేటి మండపం, తూర్పు రాజ గోపురాలు ప్రాంతం జంట గోపురాలు ప్రసాదం టికెట్ కౌంటర్లు భక్తులతో నిండాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు పర్యవేక్షణ చేశారు.



## వైభవంగా చక్రవారి అవభృథోత్సవం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 ద్వారకా తిరుమల, చిన్న వెంకన్న స్వామి వారి ఆశ్విజ మాస తిరు కళ్యాణ మహొత్సవములు నేత్ర పర్వంగాజరుగుచున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయంచక్రవారి–అవభృతోత్సవం ఘనముగా నిర్వహించారు. ముందుగా ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ స్వామి వారిని, శ్రీచక్రపెరుమాళ్ళను సింహాసనంపై ఉంచి ప్రత్యేక పూజలు,స్నపన తిరుమంజనము నిర్వహించినారు. సాయంత్రం 6 గంటలనుండి నిత్యహొమబలిహరణలు, పూర్ణాహుతి, మౌనబలి, ధ్వజావరోహణ కార్యక్రమాలు, ధ్వజావరోహణ,చక్రస్నానాలు అయిన తర్వాత సాయంత్రం శ్రీవారి ఆలయ ధ్వజ స్తంభం మీద ఆరోహణ చేసిన గరుడ పతాకాన్ని అవరోహణం (దించడం) చేస్తారు. ఈ ధ్వజావరోహణతో కల్యాణోత్సవాలకు విచ్చేసిన సకల దేవతలకూ వీడ్కోలు పలకడమే ధ్వజ అవరోహణ ఉద్దేశమని అర్చకులు తెలిపారు.నేడు ఉదయం 9 గంటల నుండి చూర్ణోత్సవం వసంతోత్సం రాత్రి 7 గంటలకు ద్వాదశకోవెల ప్రదక్షిణములు జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపాయి.



## పల్లె పండుగప్రగతికి అండగా

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలంలో పల్లె పండుగ ప్రగతికి అండగా వారోత్సవాల్లో భాగంగా తోకలపల్లి బైనేపల్లి ఆముదాలపల్లి. డి.గోపవరం పెదనంద్రకొలను గ్రామాల్లో.సిసి రోడ్లు సిసి డ్రైన్లు మెటల్ రోడ్లలకు శంకుస్థాపనలు.చేసిన ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు.టిడిపి ఉంగుటూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం డాక్టర్ వేణు. నియోజకవర్గస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి కూటమి నాయకులు మహిళలు వీర మహిళలు పెద్దలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,

## పేకాట రాయల పట్టివేత

## -10 మందిపై కేసు నమోదు

జన సముద్రం న్యూస్ ,కోహెడ, అక్టోబర్ 19 :(కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నక్కెర కొమ్ముల గ్రామంలో శనివారం పేకాట ఆడుతున్న పదిమందిపై కేసు చేసినట్లు ఎస్సై అభిలాష్ తెలిపారు. గ్రామంలో పేకట అడుతున్నారన్న సమాచారం మేరకు గ్రామం వెళ్లి పేకాట ఆడుతున్న సిరి గిరి రమేష్,సిరిగిరి మహేష్, నూనె శ్రీను, పర్వతం మల్లయ్య, నూనె ప్రశాంత్ ,సిరిగిరి ఉపేందర్, సిరిగిరి గణేష్ ,ఇరుమల్ల మొండయ్య, తాళ్లపల్లి రాకేష్, పర్వతం హరీష్ లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు 3500 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.



## కవ్వాల్ పులుల రక్షణ ప్రాంతాన్ని సందర్శించిన డి సి ఎఫ్ ఫారెస్ట్ అధికారి మాధవరావు

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 19

ఖానాపూర్ నియోజకవర్గం లో ని ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పులుల రక్షణ ప్రాంతాన్ని డి సీ ఎఫ్ ఫారెస్ట్ అధికారి మాధవరావు కవ్వాల్ టైగర్ జోన్ ను సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి మనిషి హక్కు పర్యావరణ కాలుష్యంకావడం వల్లే వాతావరణ మార్పిడి మొదలవుతుందని వారు తెలిపారు కవ్వాల్ అటవీ ప్రాంతంలో ఎన్నో రకాల జంతువులు పక్షులు వివిధ రకాల చెట్లు మొదలగు ప్రాంతాలు పర్వతాలు జలపాతాలు ఎంతో సుందరమైనవని వారు పేర్కొన్నారు వాటిని కాపాడుకోవడం మానవ మనుగడకు ఎంతో ముఖ్యం అని వారు పేర్కొన్నారు వారితో పాటుగా ఫారెస్ట్ అధికారులు డి ఆర్ ఒ ఎస్ తిరుపతి, కిరణ్మయి జ్యోతి, లాలుబై రుబిన అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**మాజీ మంత్రులు హరీష్ రావ్ కేటీఆర్ ప్రజా ప్రభుత్వంపైతప్పుడు ప్రచారం మానుకోవాలి**

**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**–ముఖ్యఅతిథిగా రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్ హాజరు**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19

కడెం:– మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయి కుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లోని ఖానాపూర్ నియోజకవర్గం కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టులో మత్స్య శాఖ రాష్ట్ర మెట్టు సాయికుమార్ తో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వంపై, మత్స్యశాఖపై బిఆర్ఎస్ అగ్ర నేతలు హరీష్ రావు, కేటీఆర్ లు తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎం అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చెరువులో చేపలు లేవంటూ ప్రచారం చేయడం సమంజసం కాదని, అనుమానాలు ఉంటే చెరువులో చేపలు ఉన్నాయో లేవో తెలుసు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు 100శాతం రాయితీతో చేప పిల్లలను అందిస్తుందని అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం పని



చేస్తోందన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో చేపల పెంపక కేంద్రం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. అనంతరం మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో పాటు అధికారులతో కలసి పడవలో ప్రయాణిస్తూ కడెం ప్రాజెక్టును విక్షించారు. ప్రాజెక్ట్ విశిష్టతను మత్స్య శాఖ చైర్మన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మత్స్యకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి సర్కిల్ లో ఇష్ట రాజ్యాంగ అక్రమ నిర్మాణాలు

**చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**రోడ్లు ఆక్రమించి నిర్మాణం జరుపుతున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారు**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 19: అక్టోబర్

మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు చూస్తే పైన పటారం లోన లటారం అనే విధంగా తయారయింది. ప్రభుత్వము ఒకపక్క హైడ్రా అక్రమ నిర్మాణాలను కూలుస్తూ ప్రజలకు మేలు చేయాలని చూస్తుంటే, మరోపక్క ప్రభుత్వంలో భాగమైన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలను అడ్డుకోకుండా ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ వినాయక నగర్ డివిజన్ పరిధిలోని కృపా కాంప్లెక్స్ సఫిల్గుడా రహదారిలో అక్రమ సెల్లార్ కమర్షియల్ భవన నిర్మాణం , రోడ్లు ఆక్రమించి మెట్ల నిర్మాణం జరుగుతున్న , మౌలాలి డివిజన్ శ్రామిక నగర్ మసీద్ ఎదురుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి కూడా చూడకపోవటం అంటే వారికి మంచిగానే అమ్యామ్యాలు అందాయని మల్కాజ్గిరి ప్రజలు ఆరోపిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ లో దాదాపు అన్ని డివిజన్ లలో కనీస నిర్మాణ నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ ఒక్క నిర్మాణాన్ని అడ్డుకున్న పాపాన పోలేదు.ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ప్రభుత్వా ఆదాయానికి గండి కొట్టడమే కాక సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు . అధికారులు తమ సొంత స్వలాభం కోసము ఆమ్ ఆమ్యాలకు ఎగబడి అక్రమ కట్టడాలకు వత్తాసు పలికితే, రేపు ప్రభుత్వం తెచ్చే నూతన చట్టాల ద్వారా అక్రమ కట్టడాలు కూల్చివేతలు ప్రభుత్వం చేపడితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడితే, ప్రభుత్వమా లేక అనుమతిలిస్తున్న అధికారుల బాధ్యత వహిస్తారు అన్నది ప్రశ్నార్థకం.ఏదేమైనా మల్కాజిగిరిలో అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతు



న్నాయి అంటే,ఉన్నత అధికారుల అండదండలతో, ముఖ్యంగా ఒక అధికారి అండతో జరిగిందని వార్తలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న అక్రమా నిర్మాణాలకు చెక్ పెట్టాలంటే ఉన్నత అధికారులు మల్కాజిగిరి సర్కిల్ పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు భావిస్తున్నారు.



## గ్రామాలలో “రీ సర్వే గ్రామ సభ” నిర్వహించిన టీడీపీ నాయకులు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19 ( పామిడి రూరల్ ) పామిడి మండల పరధి లో ఉన్నటువంటి అప్పాజీపేట గ్రామం మరియు దేవరపల్లి గ్రామల నందు గ్రామ సభను నిర్వహించి,రీ సర్వే గ్రామ సభలలో, రీ సర్వే నందు జరిగిన పొరపాట్ల వలన రైతులు ఎదుర్కొంటున్న, సమస్యల పై దరఖాస్తులను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పామిడి తహసీల్దార్, శ్రీధర్ మూర్తి, రీసర్వే డిటీ విజయ్, మండల సర్వేయర్ మురళి,సంబంధిత విఆర్వోలు,సచివాలయ సర్వేయర్లు, టిడిపి సీనియర్ నాయకులు పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, మరియు గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా. మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి చెందిన పసుల వెంకటయ్య,ఏనుగుల భూలక్ష్మి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పసుల శేఖర్ వెంకటయ్యకు రూ. 39000, ఏనుగుల భూలక్ష్మి కి రూ. 18000 ముఖ్యమంత్రి సహాయని చెక్కును అందించారు. కార్యక్రమంలో రెడ్డి ప్రవీణ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఆర్థిక సహాయం

అక్టోబర్ 19(జనసముద్రంన్యూస్ చింతపల్లి)సందే ఏసు అమ్మ మరణించిన సందర్భంగా దశదినకర్మ కార్యక్రమాన్ని చింతపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాస ని పెద్దయ్య ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు,కురుమేటి కృష్ణయ్య వర్కలా,చెన్నయ్య బావండ్లపల్లి నల్ల కాశయ్య,ఆరెకంటి యాదయ్య ఏర్పుల డావలయ్య, కోడిదుటి లక్ష్మణ్, కోడిదుటి జంగయ్య, కోడిదుటి శంకర్,వైపాక జంగయ్య, డొంకు శేఖర్, ఆరకంటి యాదగిరి,శెట్టిపల్లి రవీందర్ తిరుమలాపురం, నల్ల శ్రీకాంత్, కురుమేటి వెంకటరమణ,పోలే యాదయ్య, పోలె రాజు ,ఏర్పుల శ్రీను తదితరులు అందరూ కలిసి పదిహేను వేల రూపాయలు సందే ఏసుకు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో ఊరే భాస్కర్, సిద్ద సాయి కుమార్ పోలె రాజు పాల్గొన్నారు

## అక్రమంగా మట్టి తవ్వుతున్న జెసిబి ట్రాక్టర్లు సీజ్

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలం కేంద్రంలోని గొల్లవాగు ప్రాజెక్టు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి అక్రమంగా తవ్వుతుండగా గొల్లవాగు ప్రాజెక్టు వద్ద విధులు నిర్వహిస్తున్న లష్కర్లు మోటూరి సమ్మయ్య మాడే నరసయ్య వారు గమనించి వారి పై అధికారి వర్క్ ఇన్స్పెక్టర్ (ఇరిగేషన్) సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని జెసిబి ట్రాక్టర్ల డ్రైవర్లను ప్రశ్నించడంతో వారు భీమారం గ్రామానికి చెందిన జెసిబి ఓనర్ గొల్లపల్లి వీరేశం ట్రాక్టర్ల ఓనర్లు భోగే స్వామి కాల్వ నరేష్ అనపర్తి మధుకర్ అను వ్యక్తులకు చెందిన వాహనాలుగా వారు తెలిపారు అక్రమంగా మట్టి తవ్వుతున్నందున ప్రాజెక్టు కట్ట డ్యామేజ్ అయ్యేవిధంగా తవ్వకాలు చేస్తున్నట్టు ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ తువ్వ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జెసిబి ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు భీమారం ఎస్సై బి రాములు తెలిపారు



## వెంకిర్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి - దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ చెల్లించాలి

**-రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్. 19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ 500/– రూపాయలు చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున సిపిఎం వెంకిర్యాల గ్రామ శాఖ 9వ మహాసభ సీనియర్ నాయకులు సయ్యద్ ఉమర్ అధ్యక్షతన నిర్వహించగా ఇట్టి మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై చంద్రారెడ్డి మాట్లాడుతూ వెంకిర్యాల మార్కెట్ కు గత పది,ఇరవై రోజుల క్రితం నుండి రైతులు ధాన్యాన్ని రాశులు పోసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు.వర్షాలకు తడిసి ధాన్యం ముద్దయితుందని, తక్షణమే వెంకీర్యాలలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి కాంటాల ద్వారా తూకాలు వేసి కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వం వేసే ఇందిరమ్మ కమిటీలు రాజకీయాల కతీతంగా ఉండాలన్నారు.గృహలక్ష్మి పథకం ఇల్లు లేని పేదలను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఇందిరమ్మ కమిటీలదే తుది నిర్ణయం అనే విధానాన్ని వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సూచించారు.ఎన్నికల ముందు ప్రభుత్వం చేసిన వాగ్దానాల ప్రకారం వృద్ధాప్య,వితంతు,ఒంటరి మహిళల పెన్షన్ 4,000 మరియు వికలాంగులకు 5,000 రూపాయలు చెల్లించాలని అన్నారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల ప్రతి మహిళకు 2500 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మూసి జల కాలుష్యం నుండి ఈ ప్రాంత రైతాంగాన్ని ప్రజలను,విముక్తి చేయాలని అన్నారు.మూసి సుందరీకరణ పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజలకున్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.సుందరీకరణ పేరుతో నష్టపోతున్న నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా గృహవసతితో పాటు నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు.అనంతరం వెంకిర్యాల శాఖ సిపిఎం నూతన కార్యదర్శిగా మాదారం శివకుమార్ ని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు చింతల సుబ్బారెడ్డి,కౌడే పర్వతాలు, యాకరి లింగం,మేకల ఆంజనేయులు,రాజమణి,బర్ల సత్తమ్మ,చిలుగురాజు లక్ష్మణ్, మడుపు నరసింహతదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 25 న చలో కొలం కూడా
## కుంరం సూరు వర్ధంతి సభను విజయవంతం చేయండి

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 19 ఉట్నూర్ : ఈనెల 25 తేదీన ఉట్నూరు మండలంలోని కోలాంగూడా-దంతనపల్లి గ్రామంలో నిర్వహించే అమరజీవి కుంరం సూరు వర్ధంతి సభని జయప్రదం చేయాలని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో వర్ధంతికి సంబందించిన కరపత్రాలను నిర్వహణ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.నిజాం పాలనకు వ్యతిరేకంగా కుంరం సూరు విరోచితంగా పోరాటం చేశారని పేర్కొన్నారు.ఆ మహనీయుడి వర్ధంతి సభకు ఆదివాసులు, మేధావులు,విద్యార్థులు, కార్మికులు,కర్షకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంరం సూరు వర్ధంతి సభ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి నుండి హుస్నాబాద్
## వరకు నిదులు మంజూరు పై సిపిఐ హర్షం

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్ 19:



దశాబ్దాల కాలంగా హుస్నాబాద్ ప్రాంత ప్రజలు కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్లి రోడ్డు సరిగ్గా లేనందున అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రోడ్లు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో నిధుల కేటాయింపు కొసం రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ కృషితో తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి రాజీవ్ రహదారి క్రాస్ నుండి హుస్నాబాద్ వెళ్ళేందుకు నాలుగు లైన్లు రోడ్డు నిర్మాణం పనుల కోసం రూ77.20 కోట్ల నిధులు మంజూరు చేయించి ప్రయాణికులు ప్రజల కష్టాలు తీర్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు భారత కమ్యూనిస్టుపార్టీ తరపున హుస్నాబాద్ ప్రాంత ప్రజల పక్షాన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేశ్ కృతజ్ఞతలు తెలిపారు.



## కాటమయ్య రక్షణ కవచాల
## కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో జి ఎన్ పి గార్డెన్స్ లో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,పంజాల ఆంజనేయులు గౌడ్,మండల నాయకులు గడ్డం బాలకృష్ణ గౌడ్,పంజాల సత్తయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,చెరుకు బాలరాజు గౌడ్,పంజాల పెంటయ్య గౌడ్,దండెం ప్రభాకర్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు కల్లుగీత కార్మికులు,ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.



## మద్యానికి బానిసై పురుగుల
## మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 19

జన్నారం: మద్యానికి బానిసై జీవితం మీద విరక్తి తో యువకుడు కలమడుగు నది ఒడ్డు తీరాన పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. దస్తురబాద్ మండల్ మున్యాల గ్రామానికి చెందిన యేమునూరి రాజవ్వ భర్త లక్ష్మయ్య రెండు సంవత్సరాల క్రితం చనిపోయాడు చిన్న కొడుకు రాజేష్(27) ఊరిలో వడ్రంగి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు గత కొంతకాలంగా మద్యానికి విపరీతంగా అలవాటు పడి పని సక్రమంగా చేయకుండా మద్యానికి బానిసయ్యాడు కొన్నిసార్లు ఇంట్లో వాళ్ళు మందలించారు మూడు రోజుల కిందట ఇంట్లో నుండి వెళ్లిపోయాడు శుక్రవారం రోజున బుట్టాపూర్ లోని వల చిన్నమ్మ సుతారి సత్తవ్వ ఇంటి వద్ద రాత్రి పడుకొని ఉదయం ఏడు గంటలకు ఇంటి నుండి వెళ్లిపోయారు శనివారం రోజు న మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో యేమునురి రాజవ్వ దగ్గరికి వచ్చినా ఒకరు కలమడుగు లోని గోదావరి ఒడ్డున నీ కొడుకు చనిపోయాడని మొబైల్లో మీ వాల్ పేపర్ చూసి మీకు చెప్తున్నా అని రాజవ్వను కలమడుగు ఒడ్డుకు తీసుకెళ్లగా చనిపోయింది తన కుమారుడే అని మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె చెప్పారు దీంతో జన్నారం పోలీస్ స్టేషన్ రెండవ ఎస్ ఐ తానాజీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు చెప్పారు

## ఎద్దు గానుగ నూనె ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 19 అక్టోబర్:



రోజురోజు పెరుగుతున్న కాలుష్యం వల్ల ప్రజలు ఒకపక్క రోగాలను బారిన పడుతుంటే, మరోపక్క నాణ్యతలేని వంటనూనెలను వాడుతూ ప్రజలు ఉబ్బకాయం, గుండె వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ప్రజలందరికీ తెలియజేయాలని మంచి ఉద్దేశంతో గత మూడు సంవత్సరాల నుండి మల్కాజిగిరి నియోజకవర్గం చింతల్ బస్తీలో ఎద్దు గానుగ నూనె పరిశ్రమను ఆయుశ్రిత నేషనల్ అనే పేరుతో లాభాపేక్ష లేకుండా జగదీష్ నిర్వహిస్తూ ఉన్నారు. రాబోయే తరాలకు వంట నూనె వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులతో మొదలుపెట్టాలని ఉద్దేశంతో శనివారం చింతల్ బస్తీలో గల శ్రీకృష్ణ టాలెంట్ స్కూల్ కి చెందిన 200 మంది విద్యార్థులకు ఎద్దు గానుగ నూనె పై ప్రత్యేకంగా గానుగ యంత్రంలో విద్యార్థుల ముందు పల్లీలు వేసి చుట్టూ ఎద్దును తెంపి నూనెను తీసి, విద్యార్థులకు గానుగ నూనె వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా వంట నూనెను ఎలా పరీక్షించాలో అనే ఒక చిట్కా కూడా విద్యార్థులకు తెలియజేశారు. మార్కెట్లో దొరికే వంట నూనె మనిషి శరీరంపై ఒక చుక్క నూనె వేసి పరీక్షిస్తే మనిషి శరీరం ఏమాత్రం ఆ నూనెను స్వీకరించకుండా అలాగే వదిలేస్తుందట, అదే ఎద్దు గానుగ నూనె మనిషి ఒంటిపై ఒక చుక్క వేసి ప్రయోగం చేస్తే మనిషి శరీరం వెంటనే ఆ నువ్వు నేను శరీరంలోకి పీల్చుకోవడం జరుగుతుందని తెలిపారు. దీంతో మనిషి శరీరానికి ఏ నూనె అయితే మంచిదో మీరు తెలుసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ స్వచ్ఛమైన వంటనూనె వాడిన రోజే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఇటీవల విద్యుత్ తో నడిచే యంత్రాలు వచ్చిన అవి ఏమాత్రం సురక్షితం కాదని అన్నారు. ప్రతి తల్లి తండ్రి తమతోపాటు తమ పిల్లల ఆరోగ్యం సురక్షితంగా ఉండడానికి నెలకు ఒక రోజైనా పిల్లలతో స్వయంగా ఎద్దుగానుగా పరిశ్రమలను సందర్శించి స్వయంగా గానుగ యంత్రంలో నూనెను పట్టించుకోని తమ పిల్లలకు నూనె వల్ల కలుగుతున్న ఉపయోగాలను తెలియజేసి రేపటి తరానికి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించింది

**గురుకులాల భవనాలకు అద్దె చెల్లించక తాళాలు పడుతున్న దుస్థితి**

**ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి**

**గ్రూప్-1పరీక్ష వాయిదా వేయాలన్నందుకు అరెస్టు చేస్తారా.. హాస్టల్లోకి చొచ్చుకు వెళ్లి దౌర్జన్యం చేస్తారా**

**అగమ్య గోచరంగా మారిన వేలాది విద్యార్థుల భవిష్యత్తు**

**కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాలతో పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందుల పాలు**

**గ్రూప్-1 అభ్యర్థుల పై పోలీసుల దాష్టీకాన్ని ఖండించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్,అక్టోబర్ 19: కాంగ్రెస్ పార్టీ అనాలోచిత వైఖరితో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని,రాష్ట్రంలో విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆరోపించారు.శనివారం ఒక ప్రకటనలో సతీష్ కుమార్ ఈ విధంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అనాలోచిత విధానాల వల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు. తెలంగాణలో విద్యావ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పార్టీ చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు.గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరని, పేద విద్యార్థులకు కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని మండిపడ్డారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేదని, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదన్నారు.రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.విద్యార్థుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటమాడుతోందని,విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదని,కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర రాజధానిలో అశోక్ నగర్ ప్రాంతంలో గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని కోరినందుకు అభ్యర్థులపై పోలీసుల దాష్టీకాన్ని ఖండించారు. గ్రూప్-1 అభ్యర్థులను హాస్టల్లోకి చొచ్చుకెళ్లి మరి అరెస్టులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు.గ్రూప్ వన్ పరీక్షను తక్షణమే అభ్యర్థుల కోరిక మేరకు పరీక్ష షెడ్యూల్ ను సవరించాలని డిమాండ్ చేశారు. వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినదించే గొంతులను పోలీసులు అత్యంత కర్కశంగా నొక్కేయడం సరి కాదన్నారు.కనీసం తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వకుండా అమానవీయంగా ప్రవర్తించడాన్ని ఖండించారు.విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు ప్రైవేటు కళాశాలల మెయింటెనెన్స్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పత్తి మొక్కజొన్న,పంట కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంబించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబించిన కొనుగోల్లకు మోక్షం లేదు**

**బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్19:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో ధాన్యం పత్తి మొక్క జొన్న పంటలను ప్రభుత్వ కొనుగోలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం రోజున హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారికీ బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో ధాన్యం పత్తి,మొక్క జొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడం వలన రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని మిల్లర్లు మరియు దళారులు రైతులను నట్టేట్ట ముంచుతున్నారని వరి కోతలు ప్రారంభం అయి దాదాపు 20 రోజులు గడిచిన ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు.ప్రారంబించిన కొనుగోలు కేంద్రాలలో ఒక్క బస్తా కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని మార్కెట్ యార్డ్ లో రైతులు అమ్ముకోవడానికి తెచ్చిన ధాన్యంతో పడిగాపులు కాస్తున్నారని పత్తి మరియు మొక్క జొన్న పంటలను కొనుగోలు చేయడానికి సి సి ఐ మార్క్ పేడ్ కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ప్రారంబించలేదని రైతులు అనేక పెట్టుబడులు పెట్టి కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలు పొందలేక పోతున్నారన్నారు. ఇప్పటికైన రైతులకు సరి ఆయినా గిట్టుబాటు ధర వచ్చేవిధంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంబించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేకుంటే రానున్న రోజుల్లో రైతుల పక్షాన బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆయిలేని మల్లికార్జున్ రెడ్డి,పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరంపల్లి పర్శరాములు బొజ్జ హరీష్ పాకాల శ్యామ్ సుందర్ జెరిపోతుల లక్ష్మన్ పాలొగొన్నారు.

## ప్రజా సంక్షేమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 19 జన సముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రైతుల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండలంలో డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని వెలుపల్లి, దేవుని గుట్ట తండా, వెంపటి, గొట్టిపర్తి, తుంగతుర్తి, కొత్తగూడెం, గానుగుబండ, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులకు మద్దతు ధరతో పాటు సన్నాలకు 500 బోనస్ అందిస్తూ రైతులను రాజు చేయడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే రైతులకు సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కురూ. 500 రూపాయలు బోనస్ అందిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని ఆయన కోరారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి. దయానంద్,ఎంపీడీవో శేషు కుమార్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ గోవింద్,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, ఏఈఓలు జోష్న, మహిత రెడ్డి, సీసీ గడ్డం గిరి, ఇన్చార్జి సిసి నర్సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,ఆయా గ్రామాల కార్యదర్శులు, మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లత విజయ్ కుమార్ రెడ్డి, చింతకుంట్ల వెంకన్న, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య,సంఘ బంధం సభ్యులు, వివో ఏ లు, రైతులు తదితరులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందినశ్రీ మీసాల
## వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపిన ఆదివాసి న్యాయవాదుల అసోసియేషన్.



జనసముద్రంఅక్టోబర్19 బ్యూరో చీఫ్ టిజి%ఏ%ఎపి. ఇటీవల భద్రాచలంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న గౌరవనీయులు శ్రీ మీసాల వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమోషన్ మీద వికారాబాద్ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొందిన విషయం తెలిసిందే. జడ్జి గారి వీడ్కోలు సందర్భంగా కలసినఆదివాసి అడ్వకేట్ అసోసియేషన్ న్యాయవాదులు సన్మాన సభ లో జడ్జి గారిని కలిసి పదోన్నతి పొందిన సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు గారి కి అభివందన పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గాభద్రాచలంలో అనేక సేవలందించారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లోఆదివాసి అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చీమల నరసింహారావు రాష్ట్ర ఉపా ధ్యక్షులు సున్న రమేష్ , న్యాయవాదులు చందా హనుమంతు, కీసరి శ్రీనివాసరావు, ,కొరస కృష్ణార్జునరావు, చింత సమ్మయ్య,ఊకే రవి,ధనసరి మూర్తి, చిరంజీవి గారు, వలవల సురేష్,కారం రమేష్, కొరస నరేష్, సోందే ఆన్సర్, ఇరప సూరిబాబు,కాక సంజయ్ ,దుర్గాప్రసాద్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం20,అక్టోబర్,2024

## ఎంపీ చామలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.19, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకముగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల సురేష్ గౌడ్,సామల ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి వెలిచాల జగపతిం???

కరీంనగర్ జనసముద్రం న్యూస్ అక్టోబరు 19
పేదల పెన్నిధిగా సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత వెలిచాల జగపతిరావు చిరస్థాయిలో నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు పేర్కొన్నారు.
ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు రెండో వర్ధంతిని శనివారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు, రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు జగపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు మాట్లాడుతూ జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్ ఫెడ్ చైర్మన్ గా అత్యుత్తమ సేవలందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. నిరంతరం పేదల కోసం పరితపించిన మహా నేత జగపతిరావు అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. రాష్ట్రంలోనే కరీంనగర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా అభివృద్ధిలో తీర్చిదిద్దారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో కరెంటు వెలుగుల కోసం పరితపించిన మహనీయులు జగపతిరావు అని కొనియాడారు. పట్టుదలతో అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. యువత ఆశాజ్యోతి గా నిలిచి అనేకమందికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారని, వారి కుటుంబాలు ఎల్లవేళలా జగపతిరావును గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. వెలిచాల జగపతిరావు అంటేనే టైగర్ గా పేరు గడించారని, ఉదార స్వభావంతో అందరి మదిలో చిరస్మరణీయులుగా జగపతిరావు నిలిచారని వారు గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాల్లో ఎంతోమందిని రాజకీయాలకు పరిచయం చేసి ఉన్నత స్థానాలు అధిరోహించేలా కృషిచేసిన మహానేత



జగపతిరావు అని వారు పేర్కొన్నారు. పేదల పెన్నిధిగా తుది శ్వాస విడిచే వరకు నిరంతరం వారి సంక్షేమ లక్ష్యంగా పనిచేశారని చెప్పారు. జగపతిరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో ముందుకు నడవాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి జగపతిరావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, వహాజుద్దీన్, తిరుపతి గౌడ్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్లు సరిళ్ల ప్రసాద్,
కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల పద్మ ప్రకాష్, ఆకుల నర్మదా నర్సయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల వినోద శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, మెండి శ్రీలత చంద్రశేఖర్, కోటగిరి భూమా గౌడ్, హర్ష కిరన్మాయి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, రోళ్ల సతీష్, వెలిచాల రాజేందర్ రావు యువ సేన ప్రతినిధులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి, కొండ పరశురామ్ గౌడ్, గుమ్మడి రమేష్, తడకపల్లి రవీందర్, గొట్టిముక్కల బ్రహ్మాచారి, సంకినేని రానప్రతాప్, కందుల సాగర్, తదితరులు ఉన్నారు.

## టి యు సి ఐ లో ఐ ఎఫ్ టి యువిలీన ప్రకటనకు మాతృ సంస్థ



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19

**- ఐఎఫ్టియు కు ఎలాంటి సంబంధం లేదు**
**- ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్**

ఖానాపూర్:- భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు మౌలిక అవగాహనను, సంస్థ రాజకీయ విధానాలను విభేదిస్తూ కొంతమంది ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బయటికి వెళ్లిన ఒక విభాగం ఐ ఎఫ్ టి యు పేరుతోనే సంస్థను ఏర్పాటు చేసుకొని కొనసాగుతూ ఆ విభాగాన్ని టి యు సి ఐ సంస్థలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రకటన జారీ చేశారని ఈ ప్రకటనతో మాతృసంఘమైన ఐ ఎఫ్ టి యు కు ఎలాంటి సంబంధం లేదని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ స్పష్టం చేశారు. శనివారం నిర్మల్ జిల్లా, ఖానాపూర్ విశ్రాంతి భవనం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈప్రకటన ఐ ఎఫ్ టి యు శ్రేణులను, కార్మిక వర్గాన్ని గందరగోళానికి గురి చేస్తున్నది, కనుక ఈ ప్రక్రియ విప్లవ కార్మిక సంఘమైన ఐ ఎఫ్ టి యు జాతీయకమిటీతో కానీ, తెలంగాణ రాష్ట్ర కమిటీకి కానీ ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. 1977లో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఆవిర్భవించిన భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు నాటి మౌలిక అవగాహనకు కట్టుబడి, కార్మిక వర్గ విముక్తి కోసం, నూతన ప్రజాస్వామిక విప్లవ రాజకీయ దృక్పథంతో జాతీయ స్థాయిలోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ కృషి చేస్తుందని అన్నారు. కార్మిక వర్గ శ్రేణులు ఐ ఎఫ్ టి యు సంస్థ వెనకాల దృఢంగా నిలబడాలని కోరారు. ముఖ్యంగా ఐ ఎఫ్ టి యు శ్రేణులు మరింత ఐక్యంగా దృఢంగా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, డివిజన్ నాయకులు మాలావత్ జేవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నోరులేని జీవాల ప్రాణాలు తీసిన పిడుగు

### పిరికిడు గడ్డి తిని ఇంటికి వద్దామని వెళ్లిన మూగజీవాల ప్రాణాలు గాల్లోకలిసిపోయాయి.

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఈ విషాదం చోటు చేసుకుంది.ఎంతో కష్టం చేసి రైతు కళ్ళల్లో వెలుగులు నింపుతుంది గోమాత ఆ గోమాతపై ఆ దేవుని కరుణ లేకపాయే అయ్యో దేవుడా ఏమిటి ఈ రైతు గోస ఉరుములుమెరుపులతోకూడిన వర్షానికి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గౌరారం పంచాయతీ వినోబాబునగర్ గ్రామానికి చెందిన కోల వెంకన్న అనే రైతు కాడెద్దులు పిడుగుపాటుకు మరణించాయి
ఎవరికి చెప్పినా తీరినది ఆ రైతు ఆవేదన లక్షల రూపాయలుబోసి కాడెద్దులను కొని వాటితో వ్యవసాయం చేసి దేశానికే సహాయం చేస్తాడు రైతన్న అలాంటి రైతన్నకు ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరు అధికారులు మారిన సహాయం చేసే వారు కరువయ్యారు కనీసం ఆ దేవుని దయ కూడా లేకపోయే వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి తగు నష్టపరిహారం అందించాలని రైతు ఆవేదనతో ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.





## 22న చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలి

### ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇవ్వాలని లేకుంటే ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం-పల్లగొర్ల మోదీరాందేవ్



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
భువనగిరిఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి రూ.7,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి.బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు ఈనెల 22వ తేదీన చలో కలెక్టరేట్ ఆర్డిఓ,ఎమ్మార్వో ఆఫీస్ల ముట్టడిలను విజయవంతం చేయాలి భువనగిరి టౌన్ లో విద్యార్థులతో కలిసి కరపత్రం విడుదల చేశారు.ముఖ్య నాయకులుగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్,శక్తి మిషన్ వ్యవస్థాపకులు కడ్తాల శ్రీనివాస్ సమావేశం ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని 22వ తేదీన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కొనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి రూ. లక్ష50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి,స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి,అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి.కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు.
ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్,శక్తి మిషన్ వ్యవస్థాపకులు కడతాలశ్రీనివాస్,మైపాల్రెడ్డి,సతీష్,సిద్దు,నవీన్,లోకేష్,శివ,నితీష్,శిరీష,మానస,నివేదిత,మహేందర్,పి.శివ,ఆకాష్,హరీష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలపై ఇస్లామిక్ ఉగ్రవాదుల దాడులను వెంటనే అరికట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం వి హెచ్ పి, భజరంగ్ దళ్ నేతలు స్థానిక వినాయక చౌరస్తాలో ధర్నా కార్యక్రమం చేపట్టారు రాష్ట్రవ్యాప్తంగా హిందూ మందిరాలపై దాడులకు దిగుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ మాట్లాడుతూ.. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ కనీసం స్పందించకపోవడం హిందూ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించడమేనని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడి హిందూ దేవాలయాలు ధ్వంసం అవుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ కూడా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి గారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్న కూడా పట్టించుకోకపోవడం చేతకానితనం అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ మందిరానికి ఆనుకొని ఉన్న మసీదు టెర్రరిస్టులకు అడ్డంగా మారిందన్నారు. బజరంగ్ దళ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ కోకల సందీప్ మాట్లాడుతూ విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చి భాగ్యనగర్ లో అనేకమంది ఉగ్రవాదులు తిష్ట వేస్తున్న కూడా ఇక్కడి నిఘ వ్యవస్థ పట్టించుకోకపోవడం అత్యంత దారుణం అన్నారు.



మానసిక ఉల్లాసానికి సంబంధించిన శిక్షణ పేరుతో ఉగ్రవాదపు శిక్షణ కొనసాగిస్తున్న కూడా ఇప్పటివరకుఈరాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత హేయమన్నారు.ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న మునావర్ జామ అనే టెర్రరిస్టును పట్టుకోవడంలో పోలీస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. మునవర్ చామ శిక్షణ కేంద్రంలో ఇప్పటివరకు శిక్షణ పొందిన వందల మంది విద్యార్థుల జాడలేదని.. వారంతా ఉగ్రవాద శిక్షణ పొంది శాంతి భద్రతలను విఘాతం కలిగించే పనిలో నిమగ్నమై ఉన్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలయలే లక్ష్యంగా హిందుత్వం పై దాడి జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలోని మసీదులలో తనిఖీలు నిర్వహించాలని, ఉగ్రవాదుల జాడ తెలుసుకొని కఠినంగా చర్యలు తీసుకోవాలని భువనగిరి పట్టణంలో గతంలో జరిగిన ఉప్పలమ్మ గుడి దాడి కేసులో ఇప్పటివరకు ఎవరిని అరెస్టు చేయలేదు అదేవిధంగా స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో గోవు హత్య కేసులో కూడా ఎటువంటి అరెస్టు జరగలేదు పాత నగరం లో ఇప్పటికే దాదాపు పలు దేవాలయాలు మాయమయ్యాయని, మిగిలిన దేవాలయాలను టార్గెట్ చేసుకొని రోజుకు రోజు యదేచ్చగా దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దేవాలయాలకు



రక్షణ కల్పించాలని, ఈ విషయంలో దేవాదాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయ ఆస్తులు, దేవుడి హుండీ పైనే కన్ను వేసిన రాష్ట్రప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఇస్లామిక్ టెర్రరిస్టు భావజాలం గల వ్యక్తులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెమొరండం అందజేశారు.
ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్ సహకార్యదర్శి బురుగు సంతోష్ రెడ్డి పసుపు నూరి మనోహర్ సామాజిక సమరసత ప్రముక్ కేమోజు మల్లికార్జున్ పట్టణ కార్యదర్శి సాల్వేరు ప్రచార ప్రముఖ బింగి భరత్ వల్లబోజు సతీష్ బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ మేకల భాను కో కన్వీనర్ మార్కర్ శ్రవణ్ కుమార్ పట్టణ కన్వీనర్ నమిల నవీన్ కో కన్వీనర్ జడల అక్షయ్ గోరక్ష పొన్నాల వినయ్ అవినాష్ మయూర్ శివ శంకర్ శివ రెడ్డబోయిన బాలరాజు శ్రీనివాస చారి పబ్బోజు శ్రీధర్ రాజపేట కన్వీనర్ సత్తు నాని పవన్ బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం కౌన్సిలర్లు నరసింహ చారి ఉదయగిరి విజయ్ నర్ల నర్సింగరావు చందం మహేందర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం సహదేవ్ చీర్క సురేష్ రెడ్డి నల్ల మచ్చ శేఖర్ కృష్ణ చారి రావుల సంతోష్ నాగు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు మరమ్మతు పనులను చేయించిన గాలం వెంకన్న యాదవ్



దామరచర్ల మండలం.అక్టోబర్ 19.(జనసముద్రం న్యూస్):
నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగిన విషయం తెలిసిన వెంటనే సానుకూలంగా స్పందించి వారికి ఉన్న సమస్యలను తీర్చేందుకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ అన్నారు,మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ మరియు యాదవ్ నగర్ కాలనీలలో రోడ్లు దెబ్బతిని నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్న తరుణంలో ఎమ్మెల్యేకి సమస్యను ప్రజలు వివరించగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక నాయకులకి మరియు అధికారులకి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు,స్థానిక రాశి సిమెంట్ యాజమాన్యం సహకారంతో మైన్ స్టోన్ పంపించగ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ దగ్గరుండి డోజర్ ట్రాక్టర్ తో మైన్ స్టోన్ ని చదును చేయించి రోడ్డు మరమ్మతు పనులను చేయించారు,రోడ్డు మరమ్మతు పనులు చేయించినందుకుగాను కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు,వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ వైస్ చైర్మన్ కలిసిన ఎలిమినేటి జంగారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్ 19)
జనసముద్రం న్యూస్ మోటకొండూర్:- హైదరాబాదులో నూతనంగా నియమించబడ్డ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపినమాజీ ఉప సర్పంచ్ల ఫోరం మోటకొండూర్ మండల అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి.





## చికిత్స పొందుతూ యువకుడు మృతి



అక్టోబర్ 19 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
నాంపల్లి మండలం పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన రాపోతు సందీప్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో తలకు గాయం అవడంతో యశోద హాస్పిటల్ హైదరాబాద్ నందు చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే నాంపల్లి మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన రాపోతు సందీప్ దసరా పండుగ రోజు నేల్వలపల్లి గ్రామంలోని స్నేహితులను కలవడానికి తన ద్విచక్ర వాహనం హొండా షైన్ మోటార్ సైకిల్ పై నేల్వలపల్లికి వచ్చి తిరిగి తన స్వగ్రామమైన పసునూరు కు వెళుతుండగా అధిక వేగంగా కారణంగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్రమైన గాయం తగలడంతో హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రోజు చనిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలియజేశారు

# కొత్తపల్లి నుండి హుస్నాబాద్ కు నాలుగు లైన్ల రోడ్ల విస్తరణకు 77కోట్లు మంజూరు..

**- మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి..**



చిగురుమామిడి,జనసముద్రంన్యూస్ అక్టోబర్ 19: కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు 4లైన్ల రోడ్ల విస్తరణకు రూ.77.20కోట్లు మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రాజీవ్ రహదారి 4లైన్ల విస్తరణ కోసం రూ. 77.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం సంతోషంగా ఉందన్నారు.దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రయాణికుల సమస్యలు తీర్చిన ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికి,ఉపముఖ్యమంత్రిభట్టి విక్రమార్కకు,రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు తిరుపతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.కరీంనగర్ నుండి హుస్నాబాద్ వైపు 4లైన్ల రోడ్డు కు నిధులు మంజూరు కావటంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తిరుపతిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతారని తిరుపతిరెడ్డి తెలిపారు.

# పిల్లలను తిట్టే ప్రధానోపాధ్యాయుడు మాకు వద్దు





జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు కృషి చేస్తూ పిల్లలకు పాఠాలను బోధించాలని ప్రభుత్వం, ఓ పక్క అధికారులు చెబుతున్నప్పటికీ ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాత్రం అవన్నీ నాకేం పట్టవన్నట్లు వ్యవహరిస్తున్న తీరు ఆ గ్రామ ప్రజల ఆగ్రహానికి గురిచేసింది. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాలయ్య పాఠశాలకు సమయపాలనకు రాకుండా దఇష్టానుసారంగా వస్తున్నాడని, విద్యార్థులను నానా బూతులు తిడుతున్నాడని గ్రామస్తులు తెలిపారు. రెండు రోజుల క్రితం ఓ విద్యార్థిని నీ కూడా కొట్టడంతో మందలించి వదిలేశారు. అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రధానోపాధ్యాయుడు గలయ్యని నిలదీశారు. డీఈవో రాధ కిషన్, ఎంఈఓ పుష్ప వేణి లకు ఫోన్ చేసి పాఠశాలలో జరిగిన విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఎంఈఓ పుష్ప వేణి పాఠశాలకు వెళ్లి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి జరిగిన విషయాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు గాలయ్య పై శాఖపరమైన

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం న్యూస్,అక్టోబర్ 19
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీలో పదహారు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమానాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాండుగౌడ్, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, కె.నరసింహులు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ నూతన ఏఈగా మనోహర్



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, అక్టోబర్ 19:
నూతన ఏఈగా శనివారం మనోహర్ విద్యుత్ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నాణ్యమైన విద్యుత్‌సరఫరాచేయడంతోపాటుఎటువంటిసమస్య లేకుండా చూస్తానన్నారు. కాగా నూతన ఏఈని పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నిరసన

## మునగాల మండల పార్టీ అధ్యక్షుడు ,తొగర రమేష్



మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్
రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, మునగాల మండలం కేంద్రంలో ఆదివారం ఉదయం10 గంటలకు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నాం, మండల కేంద్రంలోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, రైతులు, సానుభూతిపరులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతంచేయవలసిందిగా కోరుచున్నానము. ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారంతో నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ.

# చొప్పదండి నియోజకవర్గ రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాము

**- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర**
**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం**



చొప్పదండి
(జనసముద్రం న్యూస్):
చొప్పదండినియోజకవర్గం గంగాధరమండలంలోని వివిధగ్రామాల్లోవరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..
రైతులు ఇబ్బంది పడకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటాము రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోంది అని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు, తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తాము అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమీటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్లు తిరుమల్ రావు దూలం బాలాగౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు రైతులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్లు పంపిణీ





యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.19
,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో జి ఎన్ పి గార్డెన్స్ లో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,బీబీనగర్ మండలం కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు బాలరాజు గౌడ్,వివిధ మండలాల గౌడ సంఘం పెద్దలు మరియు కల్లుగీత కార్మికులు,ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# డిండి ఐటీఐలో ఏడవ వాక్ ఇన్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కు అవకాశం




జనసముద్రం న్యూస్ అక్టోబర్ 19 : డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ( ఏటిసి)లోని కోప,డ్రాట్స్ మెన్ సివిల్,ఫిట్టర్,వెల్డర్ మరియు కొత్త అడ్వాన్సుడ్ కోర్సులైనటువంటి మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్),ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్,సిఎన్సి మెషినింగ్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కొత్త అడ్వాన్స్ ట్రేడ్ల యందు సీట్ల భర్తీ కొరకు అభ్యర్థులకు ఏడవ వాక్ ఇన్ అడ్మిషన్ కు అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు 10 వ తరగతి ఉత్తీర్ణులై,14 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు 30-10-2024 రోజున ఉదయం 03-00 గంటల లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు మరియు ఇంతకు ముందు వివిధ పేజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో 30-10-2024 రోజున మధ్యాహ్నం 03-00 గంటల వరకు డిండి ఐటిఐలో నిర్వహించు ఏడవ వాక్ ఇన్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కు అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.అడ్మిషన్ ప్రక్రియ మొత్తం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారము మెరిట్ ప్రకారం నిర్వహించబడునని డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు.

# కొత్తపెల్లి టు హుస్నాబాద్ నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ 72.20 కోట్లు మంజూరు



జనసముద్రం న్యూస్, కోహెడ,
అక్టోబర్ 19: (కోహెడ ప్రసాదరావు)
హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో కొత్తపల్లి వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణకు 72.20 కోట్లు మంజూరు అయ్యాయి. హుస్నాబాద్ నుండి కొత్తపెల్లి వరకు నాలుగు వరసల రోడ్డు నిర్మాణ నిమిత్తం 72.20 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వము నుండి ఉత్తర్వులు వెలబడినట్లు ఆయన వివరించారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు డబుల్ రోడ్డు ఉండటం మూలంగా వాహనాల రాకపోకల రద్దీ పెరిగి ఇబ్బందికరంగా మారిన దృష్ట్యా నాలుగు వరుసల రోడ్డు నివా నిర్మాణం ఇక్కడ అత్యవసరమని ఆయన అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా దృష్టికి తీసుకెళ్లి పలుమార్లు కోరడంతో మంజూరి ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయించినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఆటో డ్రైవర్స్ సమస్య పరిష్కరిస్తాం: కుంభం అనిల్ కుమార్ రెడ్డి




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి పట్టణంలోని జై భీం ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటి, భువనగిరి (రిజిస్టర్డు నెం.249/ 2023) యొక్క జెండా ఆవిష్కరణ హైదరాబాద్ చౌరస్తాలో జరిగినది. ఇట్టి జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిధిగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమారెడ్డి హాజరై మా సొసైటిజెండాను ఆవిష్కరించినారు. ఇట్టి కార్యక్రమములో మా సొసైటి గౌరవ అధ్యక్షులు పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాయ దశరధ స్థానిక కౌన్సిలర్లు నజీయ సల్లఉద్దీన్ 27వ వార్డు ,రత్నాపురం బలరాం గార్లు, మా సొసైటి అధ్యక్షులు గాయపాక పరమేశ్వర్, సొసైటి ఉపాధ్యక్షులు తూముకుంట వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి సంతోష్ కుమార్, సహాయ కార్యదర్శి కట్ల కిషన్, కోశాధికారి పాదం రమేష్, మరియు భువనగిరి పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ప్రముఖ రాజకీయ నాయకులు ,మా సొసైటిసభ్యులందరు కూడా ఇట్టి జెండా ఆవిష్కరణ కార్యక్రామానికి హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు.

# రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ను ప్రజావాణి హాల్లో ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్,





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 19: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ఎక్స్పర్ట్ దీరేంద్ర సామినేని ఐడిఓ సి ఉద్యోగస్తులకు, అధికారుల డ్రైవర్ లకు అవగాహన కల్పించారు. శిక్షణ కూడా ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి యం. రఘునందన్ గౌడ్, ట్రాఫిక్ ఎసిపి. కడారు వెంకట్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎల్. రామ్ మోహన్, స్పోర్ట్స్ అదికారిగోపాల్‌రావు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చూడాలని ఎండిఓ వినతిపత్రం



జనసముద్రం న్యూస్ గాంధారి అక్టోబర్ 19
గాంధారి మండలం మొండి సడక్ గ్రామపంచాయతీ పరిధిలో పనులు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో గ్రామ పంచాయతీకి చెందిన ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి అధికార పార్టీ కార్యకర్త దేమే కృష్ణ గౌడ్ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఇట్టి కబ్జాని ఆపమని ఉమ్మడి ముదేల్లి గ్రామ పంచాయతీ తరపున ఎండిఓ కివినతి పత్రం అందజేసి ఇట్టి భూమిని కబ్జా కాకుండా చూడమని గ్రామస్తులు కోరారు

# కేంద్రకారకారము చర్లపల్లి జైల్ అదాలత్




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి
జనసముద్రం న్యూస్ 19:
కేంద్రకారకారము చర్లపల్లి శనివారం జైల్ అదాలత్ నిర్వహించబడినది.ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో పరిధిలో ని న్యాయస్థానాలలో ఉన్న 37 కేసులలో పరిష్కారం చూపెడుతూ 22 మంది ఖైదీలకు విముక్తి కలిగించారు. ఇట్టి కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎల్బీనగర్ సిహెచ్. నర్మదా, పర్యవేక్షణ అధికారి జి. రామచంద్రం, మరియు ఉప పర్యవేక్షణ అధికారి పాల్గొన్నారు

# ఐకెపి సెంటఆర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి మండలంలోని నందనం బొల్లెపల్లి గ్రామంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి బాలస్వామి మాజీ ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ వీరస్వామి,మట్ట శంకర్ ,కొండల్ రెడ్డి గోదా మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రావి వేణుగోపాల్ రెడ్డి నానం కృష్ణ గౌడ్ చుక్క స్వామి,, కానుకుంట్ల బాబురావు, ఉడుతకార్తీక్ ,శివకుమార్, కొండల్, తాళ్లపల్లి బాలకృష్ణ, ఆకారం గణేష్, చిన్నపాక బాలస్వామి, అశోక్ రెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
బీబీనగర్ రైల్వే స్టేషన్ లో రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.యువకుడు బీబీనగర్ ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎరుకల మహేష్ గా స్థానికులు గుర్తించారు.దీంతో మహేష్ కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు.

# యాదగిరిగుట్ట మండల ప్రజలకు శుభవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.19)
జనసముద్రం న్యూస్
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శన సౌకర్యం స్థానికులకు ప్రతి మంగళవారము ఉదయం గం.8:15 నిమిషాల నుండి 9 గంటల వరకు అలాగే ప్రతి శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకుఉచితదర్శనసౌకర్యంకల్పిస్తున్నారు.అలాగే మండల ప్రజల కోరిక మేరకు స్థానికులతో పాటు మండలంలోని భక్తులకు కూడా ఆధార్ కార్డు సంప్రదాయ దుస్తులతో వచ్చినవారికి ఉచిత దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము, యాదగిరిగుట్ట.

ఆర్.సి.నం.ఎ3/1350/2024 తేది.19.10.2024.

ప్రెస్‌నోట్

యాదగిరిగుట్ట పట్టణ స్థానికులకు ప్రతి మంగళవారం ఉదయం గం.8.15ని॥ల నుండి 9.00 గం.ల వరకు ఆధార్‌కార్డ్ ధృవీకరణ ప్రకారం సాంప్రదాయ దుస్తులతో వచ్చిన స్థానికులకు ఉచితముగా గర్భాలయ దర్శనం మరియు ప్రతి శనివారం ఉదయం గం.7.00ల నుండి 9.00 గం.ల వరకు ఆధార్‌కార్డ్ ధృవీకరణ ప్రకారం ఉచితముగా దర్శనం సౌకర్యములు కల్పించబడుచున్నది.

ప్రస్తుతం యాదగిరిగుట్ట మండల ప్రజల విజ్ఞప్తి మేరకు స్థానికులకు దర్శన సౌకర్యం కల్పించిన మాదిరిగానే యాదగిరిగుట్ట మండల ప్రజలకు కూడ శ్రీ స్వామి వారి దర్శన సౌకర్యం కల్పించడమైనది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram